ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి



## తెలంగాణ ఉద్యమ జెఏసి మండల కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో తెలంగాణ ఉద్యమ జెఏసి రాష్ట్ర కార్యదర్శి ఈదుల లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర జయింట్ సెక్రటరీ గాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మండల కమిటీ ఎన్నిక నిర్వహించారు . ఈ ఎన్నికలో మండలంలోని లోత్తునూర్ గ్రామానికి చెందిన బిసగొని మల్లేశంగౌడ్ మండల అధ్యక్షునిగా ఎన్నిక కాగా ఉపాధ్యక్షులుగా చిరుత రాజయ్య,కళాకారుల మండల అధ్యక్షునిగా బొంకూర్ గ్రామానికి చెందిన గొల్లపెల్లి గంగారాం లను ఎన్నుకున్నారు.మండల అద్యక్షుడు మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన త్యాగధనులు గుర్తించి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఎంతో మంది త్యాగధనులతోనే ఈ రాష్ట్రం ఏర్పడిందని అన్నారుఈ కమిటీలో తన ఎన్నిక కావడం పట్ల రాష్ట్ర నాయకత్వనికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు నక్క శంకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి సూరమల్ల సత్యనారాయణ,జిల్లా ఉపాధ్యక్షుడు,గాజుల శ్రీనివాస్, గంటే శ్రీని వాస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మచ్చా పద్మ ,ఉపాధ్యక్షురాలు పొన్నం హేమలత,లక్కం కరుణ పాల్గొన్నారు.

# యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు పకడ్బందీ చర్యలు

* అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్
* 2లక్షల 50వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా
* కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పన
* టోకెన్ పద్ధతి ప్రకారం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకుని రావాలి
* ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన అదనపు కలెక్టర్



**ప్రజాపక్షం / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** జిల్లాలో యాసంగి మార్కెటింగ్ సీజన్ 202425 లో పండిన నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ తన చాంబర్‌లో యాసంగి మార్కెటింగ్ సీజన్ 202425 ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. వరి కోతల వివరాలు, గన్నీ సంచుల లభ్యత, వరి సాగు విస్తీర్ణం, రైతుల సంఖ్య, పంట దిగుబడి, వాటిని ఏ రైస్ మిల్లులకు పంపుట మొదలగు వివరాలను కొనుగోలు కేంద్రాల వారీగా అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భం గా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ మాట్లాడుతూ జిల్లాలో 2లక్షల 50వేల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందనే అంచనా ఉందని, వీటి కొనుగోలుకు అవసరమైన కొనుగోలు కేంద్రాల తుది జాబితా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. యాసంగి ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ మాసం ఎంత ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందో మండలాల వారీగా ముందస్తుగానే ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. హార్వేస్టర్లతో సమావేశం నిర్వహించి టోకెన్ పద్ధతి ప్రకారం క్రమ పద్ధతితో పంట కోతలు జరిగి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుత యాసంగి కొనుగోలు సీజన్‌లో వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల కేంద్రాలను తగ్గించి వాటి స్థానంలో ఐకెపి కేంద్రాలు ఎక్కువ ఏర్పాటు చేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జీ అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లై అధికారి రజిత, డిసిఎస్‌వో వసంత లక్ష్మి , జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, అదనపు డిఆర్‌డివో శ్రీనివాస్, సంబంధిత అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి




**ప్రజాపక్షం/నిజాంసాగర్:** ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు కాంగ్రెస్ నా యకులకు తెలియజేశారు. ఆయన గురువారం జుక్కల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నిదులు మంజూరు చేయిస్తున్నామని, మౌలిక సదుపాయాలతో పాటు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించుకుంటున్నామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి దివా ళా తీయించినా సీఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆర్థిక క్రమశిక్షణతో రాష్ట్రాన్ని అభివృద్ధది పథంలో నడిపిస్తున్నారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసి సత్తా ఛాటాలని ఆయన పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. నిజాంసాగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్, మహ్మద్‌నగర్ మండల అధ్యక్షుడు రవీంధర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల సంఘం నిబంధనలపై అవగాహన

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ ఎన్నికల సంఘం నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలకు సంబంధించిన అన్ని నియమాలు,ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఎజెంట్లుగా నియమించుకోవాలని,ఎజెంట్ల బాధ్యతలు,హక్కులను తెలియజేయాలని సూచించారు.ఫారం 6,7,8 లకి సంబంధించి దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందన్నారు. ఓటరు జాబితాలో ఉన్న తప్పులను సరిదిద్దుకునే అవకాశం కల్పించడం జరిగిందని,ఓటర్లు తమ పేరు,చిరునామ,తదితర వివరాలు సవరించుకోవాలనుకుంటే తహసిల్దార్,మున్సిపల్,ఆర్డీఓ కార్యాలయాల్లో తమ దరఖాస్తులను ఇవ్వవచ్చునన్నారు.నూతన ఓటర్ల నమోదు ప్రక్రియ కొనసాగుతుందని,18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరిని తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఒకే ఒటరు ఇతర చోట్ల ఓటు హక్కు ఉన్న,నకిలీ ఓటర్ల ఏరివేత ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం తీసుకునే చర్యల్లో రాజకీయ పార్టీలు సహకరించాలని కలెకర్ట్ కోరారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,ఆర్డీఓ రత్నకళ్యాణి,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్,బిజెపి,టిడిపి,వైఎస్సార్ సిపి,ఎంఐఎం,అమ్ ఆద్మీపార్టీల ప్రతినిధులు కొరిపెల్లి శ్రావణ్ రెడ్డి,రమేష్,నరేష్,మజార్,షేక్ హైదర్ లు ఇతర అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 4 రోజులు బ్యాంకుల్లో నిలిచిపోనున్న సేవలు

### - 22,23 సెలవులు24,25 బ్యాంకుల సమ్మె

**ప్రజాపక్షం/జగిత్యాలప్రతినిధి:** వరుసగా నాలుగు రోజులు బ్యాంకుల్లో సేవలు నిలిచిపోనున్నాయి. దీంతో ఖాతాధారులకు ఇబ్బందులు తప్పవని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈనెల 22న నాలుగో శనివారం, 23న ఆదివారం సెలవులు కావడం దాంతో పాటు 24, 25 బ్యాంకు ఉద్యోగులు సమ్మెలోకి వెళ్ళానున్నారు.బ్యాంక్ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారం కోసం ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబిఎ ) తో జరిగిన చర్చలు విఫలమవడంతో బ్యాంక్ యూనియన్లు రెండు రోజులు సమ్మెకు పిలుపునిచ్చాయని ఉద్యోగులు తెలిపారు.రెండు రోజుల పాటు బ్యాంకుల సమ్మెతో భారత ఆర్థిక రంగం స్తంభించిపోనుందనీ, ఈ సమ్మెలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులతో పాటు ప్రాంతీయ, గ్రామీణ బ్యాంకు సిబ్బంది కూడా పాల్గొననున్నారు. వచ్చే వారంలో బ్యాంకుల సమ్మె అయినప్పటికీ ముందు నుంచే అంటే మార్చి 22 నుంచే బ్యాంకు సేవలు నిలిచిపోనున్నాయి. సెలవులు, బ్యాంకుల సమ్మె నేపథ్యంలోనాలుగు రోజులు సేవలకు అంతరాయం కలుగనుంది.

## ఆందోళనకు గురికాకుండా పరీక్షలు రాయాలి

**ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి :** విద్యార్థులు భయాందోళనకు గురికాకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలని బుగ్గారం హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి అన్నారు. బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మనూష ప్యాడ్ లు పంపిణీ చేశారు. సిఆర్ పి పురుషోత్తం, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు రవి ప్రసాద్, తెలంగాణ శ్రీనివాసుల సంఘం తరపున రంగ శ్రీనివాస్, జన్మించి శ్రీనివాస్ లు పెన్నులు అందజేశారు. పాఠశాలలో వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణల మధ్య సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు హాల్ టికెట్లు, పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు.

## రామాలయం పునర్నిర్మాణానికి శ్రీకారం



**ప్రజాపక్షం/చొప్పదండి :** చొప్పదండి పట్టణంలో వేలాది సంవత్సరాల చరిత్ర కలిగిన సీతారామ చంద్రస్వామి ఆలయం పునః నిర్మాణానికి ఈ శ్రీరామనవమి తర్వాత శ్రీకారం చుడుతున్నట్లు ఆలయ అనువంశిక అర్చక కమిటీ తెలిపింది. విశ్వావసు ఉగాది రోజు బాల ఆలయం నిర్మాణానికి భూమి పూజ చేస్తామని తెలిపారు. సమావేశంలో రామాలయ అనువంశిక అర్చక కమిటీ సభ్యులు సింహాచలం జగన్‌మో హన్ స్వామి, సింహాచలం హరికృష్ణ స్వామి, సింహాచలం ప్రభాకరచార్యులు, సింహాచలం మురళీ మోహన చార్యులు, సింహాచలం నరేందర్ స్వామి, సింహాచలం విశ్వ మోహన్, సింహాచలం విద్యాసాగర్ స్వామి, సింహాచలం శ్రీనివాస్, సింహాచలం వినోద్, సింహాచలం వెంకటేశ్వర్లు, సింహాచలం అనంత స్వామి, సింహాచలం హరిన్, సింహాచలం ప్రణయ్, సింహాచలం నితిన్ తదితరులున్నారు.

## సిఎం, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం



**ప్రజాపక్షం/ఇల్లందకుంట :** బిసిలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు , ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లులకు అసెంబ్లీ ఆమోదం పొందినందుకు కృతజ్ఞతగా ఇల్లందకుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగ రామకృష్ణ ఆద్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేవారు. ఈ సంధర్బంగా రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందన్నారు. ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత బడ్జెట్‌లో బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తూ సమతుల్యమైన నిధులు కేటాయిస్తూ 6 గ్యారంటీలను అమలు పరిచేందుకు కృషి చేస్తుందన్నారు. మాజీ వార్డు మెంబర్ ఆలేటి రమేష్, కాంగ్రెస్ నాయకులు కొడం శ్రీనివాస్, రేనుకుంట్ల సారయ్య, కురిమిండ్ల చిరంజీవి, పరకాల విజయ్, మోటపోతుల భూమయ్య, మురహరి నరేందర్, పుట్ట రాజు, మురహరి రాజు, రాజీరు, అశోక్ తదితరులున్నారు.

## కాచాపూర్‌లో ఆరోగ్య మహిళా క్యాంపు

**ప్రజాపక్షం/శంకరపట్నం :** మండలంలోని కాచాపూర్ గ్రామంలో గురువారం ఆరోగ్య మహిళా క్యాంపు నిర్వహించారు. 52 మంది మహిళలకు వైద్యురాలు శ్రావణి వైద్య పరీక్షలు చేశారు. కొంతమందికి ల్యాబ్ పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ప్రతి గురువారం నిర్వహించే ఆరోగ్య మహిళా క్యాంపును మహిళలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యురాలు శ్రావణి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం స్వర్ణ, సూపర్‌వైజర్ సరోజన, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ మాటలను నమ్మవద్దు

### సుప్రీం కోర్టు నిర్ణయం మేరకు ఎస్సీవర్గీకరణకు అసెంబ్లీలో ఆమోదం
### మాజీ శాసనసభ్యుడు ఆరెపల్లి మోహన్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** మాదిగలు ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ చెప్పే మాటలను నమ్మి మోసపోవద్దని మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పేర్కొన్నారు. ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో ఆమోదం తెలిపిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. కరీంనగర్‌లోని ఆర్అండ్‌బిలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు రాహుల్ గాంధీ పాదయాత్రలో బిసి కులగణన చేస్తామని మాట ఇచ్చిన ప్రకారం బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబులకు కృతజ్ఞతలు తెలియ జేశారు. రాష్ట్రంలో మాల, మాదిగ, నేతకాని, బుడిగజంగాల జాతులే అన్ని రంగాల్లో ముందున్నాయని తెలిపారు. అందుకు సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కో చైర్మన్ దామోదర రాజనర్సింహ, మంత్రి పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఏబిసిడి వర్గీకరణ ద్వారా ఎవరికీ నష్టం జరకగుండా అందరికీ లాభమే చేకూరుతుందని స్పష్టం చేశారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకారపు భాస్కర్ రెడ్డి, బహుజన సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు మారంపల్లి లక్ష్మి నారాయణ, నాయకులు కాడె శంకర్, సముద్రాల అజయ్, గాలి అనిల్ కుమార్, జీడి రమేష్, పోతారపు సురేందర్, హస్తపురం తిరుమల, స్వరూప, గజ్జె లక్ష్మ ణ్, రమేష్ గౌడ్ తదితరులున్నారు.

## చందా న్యూరో ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత హెల్మెట్ పంపిణీ



**ప్రజాపక్షం/కరీంనగర్:** ప్రపంచ తల ప్రమాద అవగాహన దినోత్సవం సంధర్బంగా నగరంలోని జగిత్యాల రోడ్డులో గల చందా న్యూరో కేర్ సెంటర్ ఆద్వర్యంలో వాహనదారులకు హెల్మెట్ ఆవశ్యకతను తెలియజేస్తూ ఉచితంగా హెల్మెట్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధులుగా హాస్పిటల్ చైర్మన్ జయ, శంకర్‌రావు, ఆంటీ కరప్షన్ టీమిండియా వ్యవస్థాపక అధ్యక్షుడు గన్ శ్యాం ఓజా పాల్గొని మాట్లాడారు. హెల్మెట్ ధరించడాన్ని వాహనదారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, దీంతో ప్రతి రోజు ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేవారు. తలా నీదే రక్షణ నీదే అని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని పేర్కొన్నారు. ఆస్పత్రి వైద్యుడు ప్రముఖ న్యూరో సర్జన్ చందా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఏ పని చేయాలన్నా మెదకు ఎంతో కీలకమని, దాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. హెల్మెట్ లేని కారణంగా తలకు గాయాలతో నిత్యం గాయాలతో అత్యవసర పరిస్థితిలో పేషెంట్లు వస్తుంటారన్నారు. హెల్మెట్ ఆవశ్యకతపై అవగాహన పెంచేందుకే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రముఖ రేడియాలజిస్ట్ లీల శర్వాణి, ఫిజీషియన్ స్వాతి, ఆస్పత్రి ఇంచార్జి రాజేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వేడుకలు



**ప్రజాపక్షం/వీణవంక :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆద్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణను వీణవంక మండల కేంద్రంలో ఘనంగా స్వాగతించారు. డిజె పాటలతో బస్టాండ్ ఆవరణ నుంచి శివాలయ టెంపుల్ వరకు బైక్ ర్యాలీతో స్వాగతించారు. రెండు దేవాలయాలకు వాటర్ రిఫ్రిజిరేటర్లను ప్రారంభించి పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి పేద విధ్యార్థులు సుమారు పదిమందికి స్కాలర్‌షిప్ అందించడంతో పాటు పేద కుటుంబాలకు రెండు బస్తాల బియ్యం అందించారు. దాదాపు 300 మందికి డయాబెటిస్ ఉచిత చెకప్ చేయించి మందులు అందించారు. వీణవంక మండలంలోని వికలాంగుల సంఘానికి రూ.14 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సంధర్బంగా వీణవంక జోన్ చైర్మన్ రామిడి శ్రీధర్ మాట్లాడుతూ వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ వీణవంక మండలంలో సేవా కార్యక్రమాలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్, వనిత క్లబ్, నడికుడ కొత్త క్లబ్బులు ఆవిష్కరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, రీజినల్ ఇంచార్జి పవిత్రం శ్రీనివాస్, గవర్నర్ ఇల్లందకుల కిషోర్, రీజినల్ సెక్రటరీ నూక కృష్ణ, ఆర్‌సి ఐత రమాదేవి, ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల శ్రీనివాస్, వాసవి క్లబ్ అధ్యక్షుడు చిట్టిమల్ల హరిబాబు, అయిత స్వాతి, శ్రీనివాస్, రమేష్, వీణశ్రీ, జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ లెంకలపల్లి శరత్, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## బిసి బిల్లుకు చట్టబద్ధత కల్పించినప్పడే ఆబిల్లుకు సార్ధకత

### బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్



**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** అసెంబ్లీలో 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిన సంధర్బంగా కరీంనగర్ జిల్లా బిసి యువజన సంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్ న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ నుంచి మీడియాతో మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టినటువంటి 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, బిసి శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేవారు. బిసి బిల్లును 9వ షెడ్యూల్‌లో చేర్చేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ బిల్లు పాస్ అయ్యే విధంగా పార్లమెంటులో వివిధ రాష్ట్రాల కు సంబంధించిన ఎంపిలను ఒప్పించి బిసి బిల్లుకు చట్టబద్దత కల్పించి బిల్లు అమలయ్యే విధంగా చూడాలన్నారు. ఆ బిల్లుకు చట్టబద్ధత కల్పించినప్పుడే పూర్తి ఫలాలు బిసిలకు అందుతాయన్నారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య పోరాటాల ఫలితంగా వివిధ బిసి సంఘాల కుల సంఘాల పోరాటంతో తెలంగాణలో 42 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించేందుకు సహకరించిన వివిధ పార్టీలకు, బిసి ఉద్యమకారులకు, కులసంఘాల నాయకులకు , బిసి సంఘాల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. బిసి సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మనోజ్ గౌడ్, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు మేకల పర్వరాం, కరీంనగర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గుంటి స్వరూప, పెద్దపల్లి జిల్లా విధ్యార్థి సంఘం అధ్యక్షులు మల్యాల సంజీవ్ గౌడ్, కొమురవ్వ తదితరులు పాల్గొన్నారు.

## ఎబివిపి క్రీడోత్సవ్ బహుమతి ప్రదానోత్సవం




**ప్రజాపక్షం/చొప్పదండి:** స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిలను పురస్కరించు కుని ఏబివిపి చొప్పదండి శాఖ ఆద్వర్యంలో జనవరి 28,29,30 తేదీలలో స్థానిక కృష్ణవేణి పాఠశాల మై దానంలో కోకో, కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ పోటీలను నిర్వహించారు. అందులో భాగంగా విజేతగా నిలిచిన జట్లకు బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పూసాల విష్ణు, వీణాదరి పాఠశాల కరెస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్‌లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ పూసాల విష్ణు మాట్లాడుతూ చోడో మొబైల్ ఛలో మైదాన్ అంశంతో విధ్యార్థులంతా చదువుల మీద దృష్టి పెడుతూ పూర్తిగా ఆటలకు దూరం అవుతున్నారని, శారీర క ధృఢత్వాన్ని పూర్తిగా కోల్పోతున్నారన్నారు. కార్యక్రమంలో నగర కార్యదర్శి బీమనాతిని వరుణ్, జిల్లా ఎస్ఎఫ్‌డి కన్వీనర్ మునగంటి రాజు, స్పోర్ట్స్ కన్వీనర్ జెట్టి సిద్దార్థ, టౌన్ ఎస్ఎఫ్‌డి కన్వీనర్ మునిగంటి వెంకటేష్, అజయ్, వెంకటేష్, శ్రీహరి, వికాస్, సాయి తదితరులున్నారు.

## సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



**ప్రజాపక్షం/చొప్పదండి:** రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభలో ఆమోదం పొందడాన్ని హర్షం వ్యక్తం చేస్తూ చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, చొప్పదండి ఎమ్మెల్యే డా.మేడిపల్లి సత్యంల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు కడారి శంకర్, మండల నాయకులు, జిల్లా నాయకులు, మాజీ చైర్మన్‌లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచులు, తదితరులున్నారు.

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి



**ప్రజాపక్షం/చొప్పదండిః** ఎస్సీ వర్గీకరణ కోసం పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాలుగా పోరాటం చేసి సాధించుకున్న పోరాట విజయమే ఏబిసిడి వర్గీకరణ అని ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ మాదిగ అన్నారు. చొప్పదండి మండల కళాకారుల అధ్యక్షుడు మేకల అంజయ్య మాదిగ ఆద్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ వర్గీకరణ పోరాటం పూర్తిగా మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమేనన్నారు. చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జి తడగొండ శంకర్ మాదిగ, రాష్ట్ర నాయకురాలు గజ్జల రాజేశ్వరి మాదిగ, చొప్పదండి ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు సిపెల్లి నరేష్ మాదిగ, ఎంఎస్‌పి మండల అధ్యక్షుడు చిలుక దేవయ్య మాదిగ పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన వేల్పుల పెద్దిరాజు గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందగా మృతుని కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి గురువారం పరామర్శించి మృతుడి భార్య రాజేశ్వరి, కుమారుడు సురేందర్ కి 4000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నరెడ్ల రమేష్, నాగుల గణేష్,దాసరి రవి గౌడ్, ముస్కె సదానందండున్నారు.

## ప్రశాంతంగా పరీక్షలు

**ప్రజాపక్షం/ముత్తారం:** ముత్తారం మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్షచివరి రోజు కావడంతో పరీక్షను రాసిన అనంతరం ఆనందోత్సవాలతో విద్యార్థులు తమ ఇంటికి బయలుదేరారు. దీంతో మండల కేంద్రముతో పాటు గ్రామాల్లోసందడి వాతావరణం నెలకొంది.

## చికెన్ సెంటర్ నిర్వహణ అస్తవ్యస్తం.. అధ్వానం

**ప్రజాపక్షం/ముత్తారం:** ముత్తారం మండలంలోని మైదంబండ గ్రామంలోని డ్రైనేజీ కాలువపై చికెన్ సెంటర్ నిర్వహించడంతో డ్రైనేజీ కాలువలో కోళ్ల వ్యర్థాలు పడడంతో డ్రైనేజీ కాలువ అస్తవ్యస్తంగా అధ్వానం గా తయారై దుర్వాసన వెదజల్లడంతో అవార్డు ప్రజలు అనారోగ్యానికి గురి కావడం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ కాలువపై చికెన్ సెంటర్ నిర్వహిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శులు గాని అధికారులు గాని పట్టించుకోవడంలేదని గ్రామస్తులు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులకు స్పందించి చికెన్ సెంటర్ డ్రైనేజీ కాలువ పైనుండి తొలగించి తమ ఆరోగ్యాలను కాపాడాలని అవార్డు ప్రజలు కోరుతున్నారు.

## బడ్జెట్ ఎస్సీలకు అంకెల గారడీ గానే ఉంది

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** అసెంబ్లీలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎస్సీలకు అంకెల గారడిగానే ఉన్నదని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం అధ్యక్షులు మోదం పల్లి శ్రావణ్ విమర్శించారు. గురువారం రోజున విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేవెళ్ల డిక్లరేషన్ అమలు కేటాయింపులు,అంబేద్కర్ అభయా హస్తం పేరుతో దళితులకు 12 లక్షలు ఇస్తామని చెప్పి 2025–26 ఆర్థిక సంవత్సరంలో 3.04965 రాష్ట్ర ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెలు పెంచు తున్నారు తప్ప ఖర్చులు పెంచుతలేరనీ ,చేవెళ్ల డిక్లరేషన్ అమలు చేయలేదనీ 750 కోట్లు కేటాయిస్తామనీ కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోలేదనీ, రాష్ట్రంలో 60 లక్షల దళితులు ఉన్నారనీ, వారికి ప్రాథమిక సౌకర్యాలు ఇంతవరకు కల్పించలేదని ,విద్యా వైద్యం సదుపాయాలు లేవనీ, దళితులకు బడ్జెట్లో కేటాయి ంపులు లేకుండా చేసి 18% జనాభాలో బడ్జెట్లో అవకాశం ఇవ్వకపోవడం సిగ్గుచేటని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు మోదుంపల్లి శ్రావణ్ అన్నారు.

# ప్రకృతిలో ప్రతి జీవి ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన

### మోడల్ స్కూల్‌లో వరల్డ్ స్పారో డే నిర్వహణ




**ప్రజాపక్షం/చిగురుమామిడి :** చిగురుమామిడి మండల పరిధిలోని ముల్కనూర్ గ్రామంలో వరల్డ్ స్పారో డే సంధర్భంగా గురువారం ప్రపంచ పిచ్చుకల దినోత్సవం సంధర్భంగా విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు, పోస్టర్ మేకింగ్, వక్తృత్వం పోటీలు నిర్వహించారు. ఈ సందర్బంగా సైన్స్ ఉపాధ్యాయులు ప్రకృతిలో ప్రతి జీవి యొక్క ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పిచ్చుకల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల కారణాలను వివరించారు. ఒక జీవి మరొక జీవిపై ఆధారపడాల్సి ఉంటుందని, ఆహార సమతుల్యత నియమాన్ని గురించి విద్యార్థులకు వివరించారు. వేసవికాలంలో మూగజీవాలన్నింటినీ కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విధ్యార్థులు వివిధ రకాల పిచ్చుక గూళ్లను సేకరించి పక్షులకు అవసరమైన వాటర్ ఫీడర్లను తయారు చేసి ప్రదర్శించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు, నాటకాలు అలరించాయి. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ హర్షిత్ కౌర్ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విధ్యార్థులు పాల్గొన్నారు.

## అంబాల్‌పూర్‌లో సిసి రోడ్డు పనులు అడ్డుకున్న రైతు కుటుంబం



**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండల పరిధిలోని అంబాల్ పూర్ గ్రామంలో గురువారం సిసి రోడ్డు పనులను రైతు కుటుంబం అడ్డుకుంది. సిసి రోడ్డు పనులు జరుగుతుండగా చివరి దశలో ఉన్న సిసి రోడ్డు పనులను వడ్లకొండ చంద్రయ్య కుటుంబం భూమిలో నుంచి కొంతభాగం సిసి రోడ్డు కింద పోతుందని అడ్డుకోవడంతో తహసీల్దార్ భాస్కర్, ఎస్సై రవి, ఆర్ఐ ప్రత్యూష సంఘటన స్థలానికి చేరుకుని మాట్లాడారు. కాగా ఇటీవల పనులు అడ్డుకోవడంతో రెవెన్యూ అధికారులు సర్వే చేయగా 8 గుంటల వరకు ప్రభుత్వ ఉన్నట్లు తేలింది. దీంతో ఆగిపోయిన సిసి రోడ్డు పనులను చేపట్టేందుకు సిద్ధమవుతుండగా వెంకటేశం కుటుంబం అడ్డుకోవడంతో అధికారులు క్షేత్రస్థాయిలో రైతు కుటుంబంతో చర్చలు జరిపారు. రైతు కుటుంబాన్ని సముదాయించినా వినకపోవడంతో శుక్రవారం గ్రామసభలు నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శి అనూషకు తహసీల్దార్ భాస్కర్ ఆదేశించారు.

# శాత్రాజ్‌పల్లిలో లక్ష్మీ దేవర బోనాల జాతర



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాత్రాజుపల్లి గ్రామంలోని గిరిజన కులస్తుల ఆరాధ్య దైవమైన లక్ష్మీ దేవర బోనాల జాతర కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు గురువారం లక్ష్మీ దేవరా దిష్టి కార్యక్రమాలు కోయ పూజారి ఉదయ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా డప్పు చప్పులతో దిష్టిబొనం కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గిరిజన కులస్తులైన లక్ష్మీ దేవర ఆలయ పెద్దమనిషి ముంజం శంకర్ లక్ష్మీ దేవర పూజారి, అలాగే ముంజం కరుణాకర్ పోతురాజు, ముంజం అంజయ్య సార్లమ్మ, వెంకటేష్ కృష్ణ స్వామి దేవుళ్ళతో పూజలు జరిపించారు. శనివారం ఉదయం లక్ష్మి ద్వారా బోనాల కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు లక్ష్మీ దేవర కమిటీ పెద్దమనిషి ముంజం శంకర్ తెలిపారు. లక్ష్మీ దేవర బోనాల జాతర కార్యక్రమానికి సుమారుగా 2 లక్షల 50 వేల రూపాయల వరకు ఖర్చు అవుతుందని కొంత మేరకు డబ్బు చందాల రూపం లో రాగ మరి కొన్ని డబ్బులను గిరిజన కులస్తులు తల కొంత వేసుకోవడం జరిగిందన్నారు. లక్ష్మీ దేవర బోనాల జాతర కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పార్టీల కచ్చితంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేసి లక్ష్మీ దేవర బోనాల జాతర ఉత్సవాలకు తమ వంతుగా ఆర్థిక సాయం అందించాలని వారు కోరారు.

# మాంసం వ్యాపారులకు జరిమానాలు



**ప్రజాపక్షం/గోదావరిఖని :** మాంసం వ్యాపారులు తమ అమ్మకం దుకాణాల వద్ద మేకలు, గొర్రెలు వధిస్తే జరిమానా విధించడంతోపాటు చట్ట ప్రకారం చర్య తీసుకోవడం జరుగుతుందని రామగుండం నగర పాలక సంస్థ అధికారులు హెచ్చరించారు. పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానికసంస్థలు), రామగుండంనగరపాలకసంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు గురువారం రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి నేతృత్వంలో పారిశుద్ధ్య విభాగం అధికారులు పలుచోట్ల తనిఖీలు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా మాంసం అమ్మకం దుకాణాల వద్ద మేకలు వధిస్తున్న ముగ్గురు వ్యాపారులకు ఒకొక్కరికీ వెయ్యి రూపాయల చొప్పున జరిమానా విధించారు. కుళ్లిన మాంసం వ్యర్థాలు విచ్చలవిడిగా ముందున్న రోడ్లపై , సమీపంలోని కాలువలలో పడవేయడం వలన పరిసరాల్లో దుర్గంధం వ్యాపిస్తుందని ఫిర్యాదులు వస్తున్నందున మాంం దుకాణాలను కళ్యాణ్ నగర్ ప్రాంతం నుండి తరలించాలని సూచించారు. నిషేధిత ప్లాస్టిక్ సంచులను ఉపయోగించకూడదని ఆదేశించారు. సానిటరీ ఇన్స్పెక్టర్ నాగ భూషణం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , సూపర్వైజర్ దయానంద్, సంపత్‌ఈ తనిఖీలు నిర్వహించారు.

## ఆస్తిపన్ను చెల్లించని సంస్థలను సీజ్ చేసిన అధికారులు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** ఆస్తిపన్ను చెల్లించని వ్యాపార సంస్థలను రామగుండం నగర పాలక సంస్థ అధికారులు గురువారం సీజ్ చేశారు. లక్ష్మీ నగర్ ప్రాంతంలో ఏళ్ల తరబడి ఆస్తి పన్ను బకాయలు చెల్లించకుండా పలు దఫాలుగా నోటీసులు జారీ చేసినా స్పందించని నాలుగు వ్యాపార సంస్థలను పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ ఆదేశాల మేరకు రెవెన్యూ విభాగం అధికారులు సీజ్ చేశారు. డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఆర్ ఓ ఆంజనేయులు , ఆర్ ఐ శంకర్ రావు , ఖాజా వార్డు అధికారులు సంకీర్తన , శ్రీనివాస్ , సాయి తదితరులు పాల్గొన్నారు.



## విజయవంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

### - ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలను విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కల్పన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్ రెండవ సంవత్సరం కెమిస్ట్రీ / కామర్స్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఈ పరీక్షకు (4532) మంది హాజరు కావాల్సి ఉండగా, (4428)మంది హాజరు కాగా,(104) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఈ రోజు 97.7 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, ఈ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని అన్నారు.మార్చి 5 నుంచి మార్చి 20 వరకు ఇంటర్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించిన జిల్లా కలెక్టర్ , అదనప కలెక్టర్ ,పోలీస్ శాఖ,రెవెన్యూ సిబ్బంది , మున్సిపల్ సిబ్బంది ,ఆరోగ్య శాఖ, పోస్టల్ డిపార్ట్మెంట్, ఆర్టిసి, పత్రికా విలేకరులకు ఇంటర్మీడియట్ అధికారి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## పది పరీక్షకు ఏర్పాట్లు

**ప్రజాపక్షం/ముత్తారం :** పదో తరగతి పరీక్షల నిర్వహణకుఅధికారులు సర్వం చేశారు. ఈ నెల 21 (శుక్రవారం) నుంచి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు 183 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ముత్తారం మండలంలోని దర్యపూర్ ఆదర్శ పాఠశాల పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. ఉదయం 9.30 నుంచి 12.30గంటల వరకు పరీక్ష జరగనున్నట్లు ఎంఈఓ తెలిపారు.

## పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణీ

**ప్రజాపక్షం/అంతర్గాము :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, అంతర్గాము , పొట్యాల, ఎల్లంపల్లి ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు స్థానిక అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పరీక్షా ప్యాడ్స్, పెన్నులను గురువారం ట్రస్టు గౌరవ అధ్యక్షులు, అంతర్గాము తహసీల్దార్ తూము రవీందర్ పటేల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు బాగా రాసి రాబోయే కాలంలో మరెన్నో ఉన్నతమైన చదువులు చదివి ఒక అబ్దుల్ కలాం లాగా గొప్ప మేధావులు కావాలని విద్యార్థినిలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వైస్ చైర్మన్ గరిమెళ్ళ సాయికిరణ్, ప్రధాన కార్యదర్శి ఎనగందుల శ్రీకాంత్, ఆర్గనైజర్ సెక్రెటరీ కోలా ప్రణీత్ గౌడ్, ఆంగోత్ నరేష్, ఆంగోత్ శంకర్ నాయక్ లు పాల్గొన్నారు.

## రంజాన్ ప్రార్థనలకు ఈద్గాల వద్ద ఏర్పాట్లు

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రంజాన్ పర్వదినం సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఆదేశాల మేరకు రామగుండం కార్పొరేషన్, సింగరేణి అధికారులు గురువారం గోదావరిఖని పట్టణంలోని ఈద్గాలను పరిశీలించారు. స్థానిక గోదావరిఖని, ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని ఈద్గాల ప్రదేశాలను క్లీనింగ్ చేయడంతో పాటు కాంపౌండ్ వాల్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నారు. ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసేందుకు వేదిక, వేసవి సందర్భంగా మంచినీటి సదుపాయం, టెంట్లు వేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సింగరేణి ఆర్ జి 1 జీఎం లలిత్ కుమార్ తో పాటు ఎస్టేట్ అధికారులు, రామగుండం కార్పొరేషన్ ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. మత పెద్దల సూచన మేరకు ఈద్గాల వద్ద సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్ లు మహంకాళి స్వామి, ఎండి.ముస్తఫా, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు గట్ల రమేష్, డివిజన్ అధ్యక్షులు ఫజల్, పలువురు నాయకులు పాల్గొన్నారు.



## కిసాన్ మోర్చా మండల కార్యవర్గం నియామకం

**ప్రజాపక్షం / చందుర్తి :** చందుర్తి మండల బిజెపి కిసాన్ మోర్చ నూతన మండల కార్యవర్గాన్ని గురువారం నిమమించినట్లు కిసాన్ మోర్చా అధ్యక్షులు చింతకుంట సాగర్ తెలిపారు. మండల ప్రధాన కార్యదర్శిగా మూడపెల్లి ముఖేష్, ఉపాధ్యక్షులుగా బోరుగాయ తిరుపతి, బంబోతుల ప్రశాంత్, కార్యదర్శులుగా నీరటి శేఖర్, పగిడే మల్లేశం, లంబరాకేష్, తోట శంకర్, కార్యవర్గ సభ్యులుగా ఈగ శ్రీధర్, అట్టె పెల్లి సాయిలను నియమించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు మొకిలె విజయేంధర్, మార్త సత్తయ్య, సిరికొండ శ్రీనివాస్, మ్రి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకుల సంబురాలు

**ప్రజాపక్షం/ వేములవాడ :** బిసి రిజర్వేషన్లు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య అన్నారు. బిసి రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో బిల్లు పెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని నంది కమాన్ వద్ద సిఎం, మంత్రులు, ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని, ప్రజా ప్రభుత్వంలో ప్రజలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పరిపాలన స్థిరత్వం కోసం ఒకే దేశం..ఒకే ఎన్నిక

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండలబీజేపి అధ్యక్షులు పొన్నాల తిరుపతి రెడ్డి ఒకే ఎన్నిక విధానం సుస్థిర పరిపాలన కోసం బీజేపి మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం ఆయన బిజెపి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. పార్టీ ఎజెండా,దిశానిర్దేశం పై చర్చించారు.కార్యక్రమంలో జిల్లాఅధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ హాజరయ్యారు.కార్యక్రమంలో సందుపట్ల లక్ష్మారెడ్డి,బుగ్గారెడ్డి,పర్శురాములు, సాయిలు, మోర్చా జిల్లా కార్యదర్శి దుంపెన శ్రవంతి, మండల నాయకురాలు దాసరిపూర్ణిమగణేష్, సత్యంరెడ్డి, కిరణ్‌నాయక్, అడ్వకెట్ శరత్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి,ప్రదీప్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### కీలక బిల్లుల ఆమోద సమయంలో..

# అసెంబ్లీలో సభ్యుడిగా ఉండడం నా అదృష్టం

**నియోజకవర్గంలోని 5000 మంది నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాసం కింద లబ్ధి**

**చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**



**ప్రజాపక్షం/ వేములవాడ :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బిసి రిజర్వేషన్ బిల్లు, కీలకమైన ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోద సమయంలో శాసనసభ సభ్యుడిగా ఉండటం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నట్లు ప్రభుత్వ ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలో గురువారం అర్బన్ మండల పరిషత్ కార్యాలయంలో అర్బన్ మరియు రూరల్ గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన 40 చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరి కొద్ది రోజుల్లోనే రాజీవ్ యువ వికాసం కింద నియోజకవర్గానికి 5వేల యూనిట్లు వస్తున్నట్లు ప్రతి ఒక్కరికీ 50 వేల నుంచి 4 లక్షల వరకు దీని ద్వారా లబ్ధి పొందవచ్చునని తెలిపారు. అంతేకాకుండా ఇస్తామన్న 4000 రూపాయల పెన్షన్లు ప్రభుత్వం ఆర్థిక కష్టాలతోనే ఇవ్వలేకపోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, అర్బన్ రూరల్ మండలాల తహసీల్దార్లు, ఎంపిడివోలు, అర్బన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిల్లి కనకయ్య, పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వక్లాభరణం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజకీయ ఉనికి కోసమే... రైతులపై కపట ప్రేమ

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్**



**ప్రజాపక్షం/వీర్నపల్లి :** రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే బిఆర్ఎస్ నాయకులు రైతులపై కపట ప్రేమ చూపిస్తున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన పదేళ్ళ కాలంలో సిరిసిల్ల ప్రాంత రైతులకు అన్యాయం జరిగిందని, 9వ ప్యాకేజీ పనులు పూర్తిచేయక ఇక్కడి మెట్ట ప్రాంతం రైతుల పంట పొలాలు ఎండబెట్టి కెటిఆర్ స్వంత జిల్లా అయిన సిద్దిపేట ప్రాంతానికి వెళ్లే 11, 12వ ప్యాకేజీ పనులు త్వరితగతిన పూర్తి చేసుకున్నారని, అలాగే గజ్వేల్‌లోని ఎర్రవెల్లి ఫాం హౌస్‌లోని స్వంత భూములకు నీటిని తరలించారని మండిపడ్డారు. పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతులను పట్టించుకోకుండా, ఇప్పటికి స్థానిక ఎంఎల్ఏగా ఉంటూ కేటిఆర్ భాధ్యతరహితంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. మెట్ట ప్రాంత రైతులకు ఉపయోగపడే పనులు చేయడంలో గత ప్రభుత్వం విఫలమైందని, 9వ ప్యాకేజీ పనులు పూర్తిచేసేబాధ్యత మాపై ఉందని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అని, ఇట్టి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పనులు పూర్తి చేయిస్తాం అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మన్, యూత కాంగ్రెస్ మండల అధ్యక్షులు తిరుపతి యాదవ్, మాజీ సర్పంచ్ పాటి దినాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ మదన్, నక్క శ్రీనివాస్, నాయకులు భూక్య సంతోష్, దేశరాజ్ కుమార్, తుడుం రవీందర్, లక్కం బాబు పాల్గోన్నారు.

# బిసి సంక్షేమ సంఘం రంగంపేట గ్రామ కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/వీర్నపల్లి :** జాతీయ బీసీ సంక్షేమ సంఘం రంగంపేట గ్రామ కమిటీని మండల అధ్యక్షులు పరమాల మల్లేశం అధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రాయిని విష్ణు, ఉపాధ్యాక్షులుగా నక్క సుమన్, బొజ్జ భాను, ప్రధాన కార్యదర్శిగా పంబాల విద్యాసాగర్, కోశాధికారిగా పొన్నం రాకేష్, కార్యదర్శులుగా సత్యం, రాయిని అజయ్, జద్బర్ల సుధీర్, గామా బాలకిషన్, కార్యవర్గ సభ్యులుగా రాయనీ కృష్ణ, పంబాల వంశీ, నక్క సతీష్, సుతారి రాజేందర్‌లను ఎన్నుకుని నియమక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో, జిల్లా అధ్యక్షులు మ్యాకల పరశురాం సూచనలతో బీసీలంతా హక్కుల సాధనకై కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మండల సలహాదారు దేశరాజు సత్తయ్య, కార్యదర్శి భూత శ్రీకాంత్, బాజీగారి రాజు తో పాటు తదితర బీసీ నాయకులు పాల్గోన్నారు.

## ఆగని ఇసుక..వరుస పట్టివేతలు

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** మండంలో ఇసుక ట్రాక్టర్లు పలు నిర్మాణాల కోసం ఇసుకను కొడుతున్నారు.ఇదే క్రమంలో అనుమతులు లేకుండా ఇసుక రెవిన్యూ అనుమతులు తీసుకోవాలని, అక్రమంగా చేరవేయొద్దని అధికారులు,పోలీసులు హెచ్చరిస్తునే ఉన్నారు.రోజువారిగా పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో పట్టుబడిపోతున్నారు.బుధవారం నారయణపురంలో,గురువారం బుగ్గరాజేశ్వర తండా శివారులో ఇసుకట్రాక్టర్ ను పోలీసులు పట్టుకున్నారు.ఇసుకరీచ్ వెంకటాపూర్ ఒక్కటే జిల్లా కలెక్టర్ అదేశించారు.మరో రీచ్‌కు అనుమతినివ్వాలని కొంత మంది గతకొన్ని రోజుల క్రితం రెవిన్యూ అధికారులకు వినతి పెట్టుకున్నారు.ఎంతకు ప్రభుత్వం అనుమతించకపోవడం పట్ల మండల ప్రజలు ఒకింత అసహనం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

## క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన చల్మెడ

**ప్రజాపక్షం / కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం ధర్మారం సింగిల్ విండో డైరెక్టర్ పొట్లపల్లి సత్యనారాయణ, తల్లిదండ్రులు పొట్లపల్లి రాజేశ్వర్ రావు, వజ్రమ్మల స్మారకార్థం ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను గురువారం బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మి నర్సింహారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, మండల అధ్యక్షుడు దేవయ్య, సింగిల్ విండో చైర్మన్ రామ్మోహన్ రావు, బండ నర్సయ్య, మాజీ ఎంపిపి చంద్రయ్య గౌడ్, సీనియర్ నాయకులు శ్రీకుమార్, గోపు పర్శరాములు, అక్కరాజు శ్రీనివాస్, వరుణ్, గంగాధర వంశీ, మల్లేష్, శ్రీనివాస్, రాజు, శివతేజ ఉన్నారు.



## అసెంబ్లీ ముట్టడి విజయవంతం చేయండి

**ప్రజాపక్షం /చందుర్తి :** ఈనెల 26 న తలపెట్టిన ఛలో ఇందిరా పార్క్, అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మధ్యాహ్న భోజన కార్మికుల జిల్లా ప్రధాన కార్యదర్శి మీసం లక్ష్మణ్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగా మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూపాయలు 10,000 వేతనం, నిత్యావసర సరుకులు, సిలిండర్లు అందజేయాలని కోరుతూ మండల విద్యాధికారి వినయ్ కుమార్‌కి గురువారం వినతిపత్రం అందజేశారు. గత 23 సంవత్సరాలుగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల శ్రమను ప్రభుత్వాలు దోపిడీ చేస్తున్నాయని మండిపడ్డారు. నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయని దానికి అనుగుణంగా ఒక్కో విద్యార్థికి నెలకు రూపాయలు 30 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రం కేరళలో మధ్యాహ్న భోజన కార్మికుల నెలకు వేతనం రూపాయలు 15,000, కర్ణాటకలో రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ రూపాయలు 40,000వేలు అందజేస్తుండగా ఇక్కడ మాత్రం కేవలం రూపాయలు 3,000 ఇస్తున్నారని ఆవేదన చెందుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 10,000 వేతనం ఇవ్వకపోతే సమ్మెకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో మండల మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల ఏర్పాటు

**ప్రజాపక్షం/వీర్నపల్లి :** మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించబోయే పదవ తరగతి పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు కేంద్ర శాఖ అధికారి ఎ.చంద్రశేఖర్ మరియు ప్రధాన అధికారిని టి. మధుమాలతి పత్రిక ప్రకటనలో తెలియజేశారు. పరీక్ష నిర్వహించే పాఠశాల పరిసరాలలో సెక్షన్ 163/బిఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని, గ్రామంలోని అన్ని జిరాక్స్‌సెంటర్స్ మూసి ఉంచబడతాయని తెలిపారు. పదవ తరగతి పరీక్ష రాసేందుకు వివిధ పాఠశాలల నుండి 244 మంది విద్యార్థులు హాజరు అవుతారని, అందుకు గాను 12 మంది ఉపాధ్యాయులు ఇన్విజిలేటర్స్‌గా విధులు నిర్వహిస్తారని అన్నారు. విద్యార్థులకు సంబంధించిన ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలియజేశారు.



## భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/వీర్నపల్లి :** మండల కేంద్రంలోని బంజార గ్రామంలో సిఐటియు కార్యదర్శి ఎల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు ఎడపల్లి రాజేల్లయ్య ఆధ్వర్యంలో గురువారం రోజున నూతన భవన నిర్మాణ కార్మిక సంఘాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పర్లపల్లి చిన్న రాజు, ఉపాధ్యాక్షులుగా పర్లపల్లి మల్లయ్య, కోశాధికారిగా ఆత్మకూరు శంకర్, ప్రధాన కార్యదర్శులుగా తుడుము ఎల్లం, పర్లపల్లి పెద్దరాజులు ఎన్నికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికకు హజరైన సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యులు మల్లారపు అరుణ్ కుమార్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ వారి అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని సూచించారు. వారితో పాటు అసిస్టెంట్ సెక్రటరీ రాజశేఖర్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యాక్షులు గుంటుకు నరేందర్, మండంల అధ్యక్షులు భూక్య వెంకట్, మాజీ అధ్యక్షులు దేవయ్య, కార్మికులు పాల్గోన్నారు.

## అంబేద్కర్ కాలనీలో బోరవెల్ ఏర్పాటుకు కృషి

**ప్రజాపక్షం/ భీమారం/ జైపూర్ :** భీమారం మండలం కాజీపల్లి గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో చెన్నూర్ ఎంఎల్ఎ డాక్టర్ వివేక్ వెంకటస్వామి కృషితో బోరవెల్ ఏర్పాటు చేశారు. కాలనీలో ప్రజలు త్రాగునీరు లేమితో సంవత్సరాలుగా ఇబ్బందులు పడు తుండగా, విషయాన్ని ఎంఎల్ఎ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే చర్యలు తీసుకుని బోర వెల్ ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎంఎ ల్ఎ డాక్టర్ వివేక్ వెంకటస్వామికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ కాంగ్రెస్ వర్కర్స్ కమిటీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జ్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ షడంజెట్టి రమేష్, శంకర్, కుంటాల పోచం, గోదారి బానేశ్, దేవ పోచం పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనుల పర్యవేక్షణ



**ప్రజాపక్షం/మందమర్రి:** మందమర్రి మండలం పొన్నారం గ్రామ పంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను మండల ఎంపిడిఓ రాజేశ్వర్, టిఎ రాజమ ల్లులు గురువారం పరిశీలించారు.ఈ సంద ర్భంగా అటవీ ప్రాంతంలో నిర్మిస్తున్న మినీ పార్కులేషన్ ట్యాంక్ పనులను పర్యవేక్షించ డంతో పాటు, గ్రావెల్ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, జిల్లా అధ్యక్షుడు ఈద లింగయ్య, మాజీ సర్పంచ్ సంకే లక్ష్మి, మాస్ సంతోష్ కుమార్, పెంచాల రాజ లింగు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షల సందర్భంగా 163 సెక్షన్ అమలు

**ప్రజాపక్షం/ తాండూర్:** పదవ తరగతి పరీ క్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద 200 మీటర్ల పరిధిలో 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్ అమలులో ఉంటుందని, తాండూర్ ఎస్ఐ కిరణ్ కుమార్ గురువారం స్థానిక అధికారు లతో కలిసి పరీక్ష కేంద్రాలను సందర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈనెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరగబోయే పరీక్షల నేపథ్యంలో తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో పరీక్షా కేంద్రాల వద్ద గుంపులుగా గుమిగూడడం, ర్యాలీలు, ధర్నాలు, సభలు, సమావేశాలు, ప్రచారాలు నిర్వహించడం నిషేధం అని పేర్కొన్నారు. అలాగే, పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరీక్షల సమయాల్లో పోలీ సుల బందోబస్తు ఏర్పాటు చేస్తామని, ఎవ రైనా శాంతి భద్రతలకు భంగం కల్పించినట్ల యితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు.

## ఎస్‌సి, బిసి బిల్లుల ఆమోదంపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



**ప్రజాపక్షం/మంచిర్యాల:** తెలంగాణ అసెంబ్లీలో ఎస్‌సి, వర్గీకరణ బిల్లు, బిసి రిజర్వేషన్ బిల్లు (42శాతం) ఆమోదం పొందిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తూ కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు నిర్వహించాయి. టిపిసిసి అధ్యక్షుడు, ఎంఎల్‌సి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపుతో మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా డిసిసిసి అధ్యక్షు రాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఐబి చౌరస్తా వద్ద ఈ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఎంఎల్ఎ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం మిఠా యిలు పంపిణీ చేసి, టపాకాయలు పేల్చి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతిని ధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నేతలు, యువ జన కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి



**ప్రజాపక్షం/జన్నారం:** విద్యార్థులు ఒత్తిడిని జయించి భయం లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని, జన్నారం మండల తహసీల్దార్ రాజా మనో హర్ రెడ్డి సూచించారు. కలమడుగు ఉన్నత పాఠశాలను గురువారం సందర్శించిన ఆయన పదవ తరగతి విద్యార్థు లకు హాల్ టికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ పది సంవత్సరాల పాటు కష్టపడి చదివిన మీరు ఇప్పుడు మరో మెట్టుకు ఎదుగుతున్న ఈ సమయంలో, మీకోసం, మీ కుటుంబం కోసం చదివి, సమాజానికి మంచి పేరు తేవాలని సూచించారు. చదువు కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాకుండా విలువలతో కూడిన విద్య పొందాలని, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి సమాజానికి సేవలు అందించాలని సూచించారు. ఈ రోజుల్లో కుటుంబ బంధాలు తగ్గిపోతున్నాయని, దానికి సోషల్ మీడియా కూడా ఒక కారణమని పేర్కొంటూ, దానిని జ్ఞాన సముపా ర్జన కోసం ఉపయోగించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కట్ట రాజమౌళి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు



**ప్రజాపక్షం / కాగజ్ నగర్:** పదవ తరగతి విద్యా ర్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంత వాతావర ణంలో పరీక్షలు రాయాలని మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ సూచించారు. గురువారం మండ లంలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రా లను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ మాట్లాడుతూ మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగే పరీక్షల కోసం మండలంలో ఆరు పరీక్షా కేంద్రాలను అర్బన్ ప్రాంతంలో, రెండు పరీక్షా కేంద్రాలను రూరల్ ప్రాంతంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ విద్యా సంవత్సరంలో మండలంలోని 907 మంది బాలురు, 748 మంది బాలి కలు కలిపి 1,655 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవు తున్నట్లు తెలిపారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు జరుగుతాయని, విద్యార్థులు ఉదయం 8:30 గంటల నుంచి పరీక్షా కేంద్రం లోకి అనుమతించబడతారని, ఉదయం 9:35 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రవేశం ఇవ్వబోమని స్పష్టం చేశారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరాలు, విద్యార్థుల కోసం డెస్క్ బెంచీలు, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

## పోచారం ఎన్నినిధులు తీసుకొచ్చారో నోరు విప్పాలి...



**ప్రజాపక్షం/బాన్సువాడ :** బాన్సువాడ నియోజకవర్గ అభి వృద్ధి కోసమే పార్టీ మారిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గానికి ఎన్ని నిధులు తీసుకువచ్చారో ప్రజ లకు సమాధానం చెప్పాల్సిన అవసరముందని, అసెంబ్లీలో తన గొంతు ను వినిపించాలని మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ అన్నారు. గురువారం బాన్సువాడ పట్ట ణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవే శపెట్టిన బడ్జెట్ ప్రజలను మరోసారి నమ్మించి మోసగించ డానికే ఉందని ఆయన దుయ్యబట్టారు. రైతు సంక్షేమమని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీని చేస్తామని చెప్పి ఎక్కడ కూడా వంద శాతం రుణమాఫీ చేయలేదన్నారు. రైతు భరోసా సాయం కింద ఇప్పటి వరకు కొన్ని గ్రామాల్లోరైతు భరోసా రైతులకు అందలేదన్నారు. బడ్జెట్‌లో కౌలు రైతు లకు, ఆటో కార్మికులకు, మహిళలకు 2500 విద్యార్థిని లకు స్కూటీలు, ఆసరా పెన్షన్లు పెంపు ఊసేలేదని, ఆరు గ్యారెంటీలు, 420 అబద్ధపు హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను వంచిస్తుందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బాన్సువా డలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సిసి రోడ్లు, అభి వృద్ధి పనులు చేపట్టారో నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరముందన్నారు. కార్యక్ర మంలో నాయకులు మోచి గణేష్, సాయిబాబా, రమేష్, యాదవ్, అఫ్రోజ్, నర్సింలు, రామన్న, జీవన్, అనిల్ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జిని కలిసిన నిజామాబాద్ పోలీసు కమిషనర్



**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** నిజామాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీల కుంచాలని జిల్లా కోర్టు కార్యాలయంలో గురువారం నిజామాబాద్ పోలీసు కమి షనర్ పి. సాయిచైతన్య మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమొక్క అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ మూర్తి పోలీసు కమిషనర్‌ను స్వాగతిస్తు అభినందించారు.

## రేషన్ దుకాణాలలో ప్రధాని మోడీ ఫొటో పెట్టాలని తహసీల్దార్‌కు వినతి

**ప్రజాపక్షం/బాన్సువాడ:** ప్రజలకు అందిస్తున్న రేషన్ దుకాణాల్లో దేశ ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటాన్ని ఉంచాలని గురువారం బీర్కూర్ తహసీల్దార్‌కు బిజెపి నాయకులు వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు సాయికిరణ్ మాట్లాడుతూ దేశ ప్రజలకు ఉచితంగా రేషన్ బియ్యాన్ని అంది స్తున్న ప్రధాని ఫొటో రేషన్ దుకాణాల్లో ఉంచేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు సాయికిరణ్, యోగేష్, శ్రీనివాస్, సాయిలు, సాయిబాబా, పండరి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నేడు శుక్రవారం నుండి ప్రారంభ మయ్యే 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిజాంసా గర్ మండల విద్యాశాఖ అధికారి తిరుపతిరెడ్డి తెలిపారు. ఆయన గురువారం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మాట్లాడారు. 2 పరీక్ష కేంద్రాలలో మొత్తం 340 మంది విద్యా ర్థులు పరీక్షకు హాజరు కానున్నారని, వాటిలో నిజాంసాగర్ ఉన్నత పాఠశాలలో 150 మంది, మోడల్ స్కూల్ కేంద్రంలో 190 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారన్నారు. ప్రతీ కేంద్రంలో సీఎస్ రూంలో సీసీ కెమెరా ఏర్పాటు చేయడం జరిగిందని, సీసీ కెమెరా సమక్షంలో ప్రశ్నపత్రం తెరవవలసి ఉంటుందన్నారు. అలాట్ చేయ బడిన సీఎస్, డీఓ, ఇన్విజిలేటర్లు హాజరు కాగా వారికి ఆయన తగు సూచనలు చేశారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/పిట్లం:** మండలంలోని హస్నాపూర్ గ్రామంలో గురు వారం ప్రభుత్వం ఇచ్చిన హామీ 6 గ్యారెంటీల్లో భాగంగా గ్రామా నికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి గాను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు 5 ఇండ్లకు భూమిపూజ జచే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ముందుందన్నారు. అమ లుకు కొద్దిగా ఆలస్యం అయినా నిరుపేదలకు న్యాయం చేయ డంలో కాంగ్రెస్ ఎల్లప్పుడు ముందుంటుందని కొనియాడారు. ఈ విషయంలో లబ్ధిదారుల వద్ద ఎవరైనా దళారీ వ్యవస్థ నడిపినట్ల యితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అదేవిధంగా పిట్లం మండలకేంద్రంలోని ఎంఎం కాలనీలో, ముకుందరెడ్డి కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జంబిగె హన్మండ్లు, సీనియర్ నాయకులు అడ్వకేట్ రాంరెడ్డి, మోహన్‌రెడ్డి, భాస్కర్‌యాదవ్, గోపాల్‌రెడ్డి, కాశీరాం, నజీబ్, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ ఎస్‌సి మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

**ప్రజాపక్షం/పిట్లం:** పిట్లం మండలకేంద్రంలోని మండల ప్రజాపరి షత్ కార్యాలయంలో గురువారం రోజున జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సాధికారతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు అండగా ఉంటూ, వారిని ప్రోత్సా హిస్తూ వారి అభ్యున్నతికి తోడ్పడుతుందన్నారు. ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పెట్టుకుం దన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తాండూర్ వారసంత వేలం

**ప్రజాపక్షం/ తాండూర్:** మండలంలోని తాండూర్ గ్రామపంచా యతీ పరిధిలో నిర్వహించే బుధవారం వారసంత వేలం గురు వారం ఐబి కేంద్రంలో ఎంపిడిఓ శ్రీనివాస్, ఎంపిఓ అనిల్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. తాండూర్ పంచాయతీ కార్యదర్శి దివాకర్ అధ్యక్షతన జరిగిన ఈ వేలంలో మండలంలోని కిష్టంపేట గ్రామా నికి చెందిన షేక్ మోహిన్ అలీ రూ.1,02,000కు వేలం దక్కించు కున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి డి.దివాకర్, గ్రామ పెద్దలు, వేలం డిపాజిట్ దారులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షల ఏర్పాట్ల పరిశీలన



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** పదవ తరగతి పరీక్షల ఏర్పాట్ల పై రాష్ట్ర విద్యాశాఖ నుండి నిర్మల్ జిల్లాలోని పదవ తరగతి పరీక్షలను పరిశీలించడానికి పరిశీలకుడిగా నియమించబడ్డ టి.శ్రీనివాస్ గురువారం రోజు నిర్మల్ లోని చాణక్య ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పరీక్షల సహాయ కమిషనర్ ముడారపు పరమేశ్వర్ తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన సీ.ఎస్,డిఓ లతో ఏర్పాట్లపై మాట్లాడారు.గదులన్నీ తిరిగి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కేంద్రంలో కేటాయించబడిన 280 మంది విద్యార్థులకు 13 మంది ఇన్విజిలేటర్ లు విధులు నిర్వర్తిస్తారన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని,కేంద్రంలో తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.సీటింగ్ అరేంజ్మెంట్ పద్ధతి ప్రకారం చేయాలన్నారు.ఈ కేంద్రంలో విధులు కేటాయించబడిన సిబ్బంది తో సమావేశాన్ని నిర్వహించి,పరీక్షల ప్రక్రియ,నిర్వహణపై సూచనలు,సలహాలు అందించారు.ఇన్విజిలేటర్ లు తప్పకుండా ఐడి కార్డ్స్ ధరించాలని,సెల్ఫోన్లు తీసుకురావద్దని,ఇతరులు ఎవరికి ప్రవేశం కల్పించవద్దని సూచించారు.అలాగే విషయం ఉన్న రోజు విషయ ఉపాధ్యాయులు ఎవరు కూడా విధుల్లో ఉండరాదని తెలియజేశారు.ఇన్విజిలేటర్ లు ఓఎంఆర్లను జాగ్రత్తగా చెక్ చేసుకొని,సరైన విద్యార్థులను గుర్తించి,ఎవరి ఓఎంఆర్లు వారికి ఇవ్వాలని తెలియజేశారు.విద్యార్థులకు వారి సీటు ఏ గదిలో ఉంటుందో క్లియర్ గా రూముల యొక్క ఫ్లో చార్ట్,గదులవారీగా విద్యార్థుల హాల్ టికెట్ నెంబర్లను పెద్ద సైజులో ప్రదర్శనగా ఉంచాలని,అదేవిధంగా అధికారుల వివరాలను వారి మొబైల్ నెంబర్ లతో ప్లెక్సీల ద్వారా ప్రదర్శించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పరీక్ష కేంద్రం ముఖ్య పర్యవేక్షకుడు డి.మోహన రావు,శాఖ అధికారి మునీందర్ రాజు,ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి..

**ప్రజాపక్షం/సారంగాపూర్ :** సారంగాపూర్ మండలంలో మొత్తం మూడు సెంటర్లలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది.గవర్నమెంట్ జూనియర్ కాలేజీ సారంగాపూర్ లో 159 విద్యార్థులు,9 ఇన్విజిలేటర్స్,జడ్పీహెచ్ఎస్ సారంగాపూర్ లో 199 విద్యార్థులు,11 ఇన్విజిలేటర్స్,జడ్పీహెచ్ఎస్ బీరవెల్లి లో 41 విద్యార్థులు,4 ఇన్విజిలేటర్స్ ఉన్నారు.విద్యార్థులకు త్రాగునీరు మరుగుదొడ్లు ఇతర సదుపాయాలను కల్పించడం జరిగిందని ఎంఈఓ మధుసూదర్ తెలిపారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు..

**ప్రజాపక్షం/దిలావర్ పూర్:** దిలావర్ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు గురువారం జరిగిన ద్వితీయ సంవత్సరం కెమిస్ట్రీ,కామర్స్ అండ్ అకౌంటెన్సీ తో ప్రశాంతంగా ముగిశాయి. ఈ రోజు పరీక్ష కేంద్రాన్ని జిల్లా పరీక్షల విభాగం అధికారి జాదవ్ పరశురామ్, సునీల్ కుమార్, జాదవ్ రవి కిరణ్ ఆకస్మికంగా పరీక్ష కేంద్రాన్ని తరికి చేశారు.అదేవిధంగా సిట్టింగ్ స్క్వాడ్ వెంకటేశ్వర్లు,అబ్దుల్ రైమన్ పర్యవేక్షణ చేశారు.అని పరీక్ష కేంద్ర ప్రధాన నిర్వహకులు పి.ఆనందం డిపార్టుమెంట్ అధికారి డి.నరహరి తెలిపారు.

### నిర్మల్ లో

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** బోర్డు ఆఫ్ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు మార్చి 5వ తేదిన ప్రారంభమై గురువారం రోజు పరీక్షలు ముగిసిన వేళ ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు పరీక్షలు చక్కగా రాసి,పరీక్షలు ముగిసిన అనంతరం పరీక్ష సెంటర్ల వద్ద మధురానుభూతులను పంచుకున్నారు.రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్ విద్య గురించి,భవిష్యత్తులో ఇండినీరింగ్,డాక్టర్ వృత్తుల గురించి కాసేపు చర్చించుకున్నారు.రెండు సంవత్సరాల విద్యా జీవితంలో స్నేహితులతో ఉన్న అనుబంధం ఎప్పటికి మరవలేనిది అని వారు కొనియాడారు.

## విద్యార్థులకు సింగరేణి ఓపెన్ కాస్ట్ సందర్శన




**ప్రజాపక్షం/కాగజ్ నగర్:** పిఎంశ్రీ స్కీమ్‌లో ఎంపికైన కాగజ్‌నగర్ మైనార్టీ బాలురు 2కు చెందిన విద్యార్థులు గురువారం సింగరేణి ఓపెన్ కాస్ట్ ఖైరిగూడ, సిహెచ్ పి గోలేటిని సందర్శించారు. ఫీల్డ్ విజిట్‌లో భాగంగా ప్రిన్సిపాల్ షగుఫ్తా ఫిర్దోస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ నరేంద్ర, సేఫ్టీ ఆఫీసర్ అనుగ్రన్ నారాయణ విద్యార్థులకు అక్కడి యంత్రాలు ఎలా పని చేస్తాయో, వాటిని ఎందుకు ఉపయోగిస్తారో వివరించారు. డంపర్, పార, బోల్డర్ తదితర పరికరాల పని విధానం గురించి తెలియజేశారు. సిహెచ్ పి వద్ద కన్వేయర్ బెల్ట్ పనితీరు, బొగ్గు లోడింగ్ ప్రక్రియ గురించి స్పష్టంగా వివరించారు. సింగరేణి కంపెనీ విధానాన్ని అర్థం చేసుకోవడంలో విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థుల అవగాహనను మెరుగుపరిచేందుకు, అలాగే ఉద్యోగుల శ్రమను ప్రత్యక్షంగా అనుభవించేందుకు ఉద్దేశించినదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవళిక, రామకృష్ణ, నాగరాజు, ప్రభాకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిత్వ వికాసంపై విద్యార్థులకు అవగాహన




**ప్రజపక్షం/పెంచికలపేట్:** వ్యక్తిత్వ వికాసంతోనే విద్యార్థులు జీవితంలో విజయాన్ని సాధించగలరని మోటివేషనల్ స్పీకర్ సుందిళ్ళ రమేష్ అన్నారు. పెంచికల్ పేట మండల కేంద్రంలోని ప్రభుత్వ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఎన్. కవిత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సుందిళ్ల రమేష్ మాట్లాడుతూ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగితే విజయం ఖాయమని అన్నారు. ప్రతి విద్యార్థికి లక్ష్యం స్పష్టంగా ఉండాలని, దీని కోసం క్రమశిక్షణ, సమయపాలన అలవాటు చేసుకోవాలని సూచించారు. చెడు అలవాట్లు, సెల్ ఫోన్ కు అధికంగా అలవాటు పడటం విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తుందని హెచ్చరించారు. ఒత్తిడిని అధిగమించేందుకు ఫిజికల్ రిలాక్సేషన్, మెంటల్ రిలాక్సేషన్, ఎమోషనల్ రిలాక్సేషన్, స్పిరిచువల్ రిలాక్సేషన్ వంటి విధానాలను పాటించాలని సూచించారు. బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని, పరీక్షలు అంటే భయపడాల్సిన అవసరం లేదని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎఎన్ఎం శ్రీవెన్నెల, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యపై ముందు జాగ్రత్త చర్యలు ..



**ప్రజాపక్షం/నేరడిగొండ :** గతంలో పెద్దలు చెప్పిన సూత్రం వర్షాకాలంలో బొట్టు బొట్టును ఒడిసి పట్టి భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో అసలే ఎండాకాలం ఆపై త్రాగునీటి సమస్య తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు మండలంలోని పలు ఆవాసాలలో నీటి ఎద్దడి ఏర్పడకుండా అవసరమైన కాలనీల లోని వ్యవసాయ బోరు బావుల నీటిని తీసుకునే విధంగా నీటి ఎద్దడి ఏర్పడే గ్రామాలైన లక్కంపూర్,చించోలి,తేజాపూర్,తదితర గ్రామాలను మండలంలోని ఆయా శాఖల అధికారులతో కలిసి ఎంపీడీవో రాజ్వీర్,ఆధ్వర్యంలో గ్రామాలలో తలెత్తే సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గాలను చూసించడం జరిగిందని ఎంపీఓ లక్ష్మ ణ్,తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఏవో,ఏఈఓ సౌజన్య,ఏపీఓ వసంత్,ఆరుడబ్ల్యూస్ ఏఈ,ఈజీఎస్ ఏఈ భీమ్రావు,టిఏ కరీముద్దీన్,ఎఫ్ఏ లతా,పంచాయతీ సెక్రటరీ సునీల్ కుమార్,మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధికి దరఖాస్తుల స్వీకరణ

**ప్రజాపక్షం/ నస్పూర్:** రాష్ట్ర ప్రభుత్వం 2025 సంవత్సరానికి గాను జిల్లాలోని ఎస్‌సి విద్యార్థినీ, విద్యార్థుల ఉన్నత చదువుల కొరకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం ద్వారా ఆర్థిక సహాయం కోసం అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి పోటు రవీందర్రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి (స్ప్రింగ్ సీజన్ కొరకు) క్రింద ప్రభుత్వ ఆర్థిక సహాయం కోసం ఏదేని 4 సం డిగ్రీ చదివిన, చివరి సం॥ చదువుతున్న వారు దరఖాస్తు చేసుకోవాలని, ఎస్‌సి విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత చదువుల కొరకు అమెరికా, ఇంగ్లాండ్, స్విట్జర్లాండ్, కెనడా, న్యూజిలాండ్, సింగపూర్, సౌత్ కొరియా తదితర దేశాలలో ఉన్నత చదువులు చదివేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు మే 19వ తేదీ లోగా ఆన్ లైన్‌లో https://telanganaepass.cgg.gov.in వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## దుకాణ సముదాయాలకు త్వరలో వేలం

**ప్రజాపక్షం/సోన్:** మండలంలోని న్యూవెల్మల్ గ్రామంలో ప్రత్యేక అధికారి రాజమల్లు,గ్రామ కార్యదర్శి భూపాల్ రెడ్డి అధ్యక్షతన గ్రామసభను గురువారం నిర్వహించారు.కార్యదర్శి మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నుండి రూ.18 లక్షల నిధులు మంజూరయ్యాయని వీటిని గ్రామంలో అవసరమున్న చోట డ్రైనేజీలు సిసి రోడ్ల నిర్మాణాలకు ఉపయోగించాలని,బస్టాండ్ సమీపంలో గల దుకాణ సముదాయాల భవనాలను త్వరలోనే వేలం వేస్తామని అన్నారు.అంగన్వాడీ భవన నిర్మాణ మరమత్తుల పనులు పూర్తి చేయాలని,ఊరికి ఆర్టిసి బస్సు రావడం లేదని,వాటిక వద్ద ముళ్ళపొదలతో చాలా అస్తవ్యస్తంగా ఉందని, మిషన్ భగీరథ నీళ్లు సరిగా రావడం లేదని,ఇలా పలు రకాల స్పందించిన ప్రత్యేక అధికారి సమస్యలు త్వరలో ఈ సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంకుల నాగయ్య,అంకం శ్రీనివాస్,రాచకొండ సాగర్,అంగన్వాడీ టీచర్లు కొండ రాజమణి,బండారి రమాదేవి,బొడ్డు గోదావరి,బాలాయి చిన్నయ్య,పిండి మల్లయ్య, ప్రజలు పాల్గొన్నారు.

## చిన్ననాటి మిత్రుడికి పూర్వ విద్యార్థుల అండ

**ప్రజాపక్షం/దిలావర్పూర్:** మండలంలోని సిర్గాపూర్ గ్రామానికి చెందిన నర్సయ్య కు గతంలో జరిగిన ప్రమాదంతో మంచానికే పరిమితమయ్యాడు.విషయం తెలుసుకున్న అతడితో కలిసి చదువుకున్న నర్సాపూర్(జి) మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల 199798 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు తాము పోగుచేసిన రూ.40 వేల నగదు ను అందించి ఉదారతను చాటుకున్నారు. మిత్రుడికి భవిష్యత్తులో అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

**ప్రజాపక్షం/సోన్:** మండలంలోని లెఫ్ట్ పోచంపాడు సాంఘిక బాలికల గురుకుల పాఠశాలలో 163 మంది,సోన్ ఉన్నత పాఠశాలలో 136 మంది పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు హాజరు పూర్తయినాయని పరీక్ష కేంద్ర చీఫ్ సూపర్డెంట్ గజపల్లి నర్సయ్య డిపార్ట్మెంటల్ ఆఫీసర్ చంద్రశేఖర్ రావు గురువారం తెలిపారు.విద్యార్థులకు కొరకు త్రాగునీటి సౌకర్యం,టాయిలెట్స్,ఫ్యాన్లు ఇతర అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి కోడిశెట్టి పరమేశ్వర్ అన్నారు.పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించబడినందున జిరాక్స్ సెంటర్లను మూసివేయుటకు ఆదేశాలు జారీచేసినటు తెలిపారు.పరీక్షల నిర్వహణ కొరకు అవసరమైనంత ఇన్విజిలేటర్లను నియమించినట్లు,విద్యార్థులు పరీక్షా కేంద్రానికి మొబైల్ ఫోన్లను,డిజిటల్ గడియారములను ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలను తీసుకురావద్దని అన్నారు.

# ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కరువు

**ప్రజాపక్షం/ఆర్మూర్ :** పని జరిగే ప్రదేశంలో ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మండుటెండలకు పనులు చేయలేక తల్లడిల్లిపోతున్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో సేద తీర్చడానికి టెంట్లు, తాగునీరు, ప్రథమచికిత్స కిట్లు అందుబాటులో ఉంచాలి. కానీ వీటన్నింటిని ఏర్పాటు చేయడం లేదని, కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం తాగునీరు సౌకరర్యం కల్పించడం లేదన్నారు. తాగునీళ్ళను కూడా ఇంటి వద్ద నుంచే తెచ్చుకుంటున్నామని కూలీలు వాపోయారు.

వేసవి ప్రారంభంలోనే ఉష్ణోగ్రతలు ఎక్కువ ఉండడంతో ఎక్కడ వడదెబ్బ తగులుతుందోనని భయం కూలీలను వెంటాడుతుంది. కూలీలు సేద తీర్చడానికి టెంట్లను ఏర్పాటు చేయాలని తక్షణమే ప్రభుత్వం కనీస సౌకర్యాలు కల్పించాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు.

**డాక్టర్ రవి కుమార్**
**ప్రభుత్వ ఆసుప్రతి సూపరింటెండెంట్**

ఎండాకాలం కూలీలు వడదెబ్బకు గురై ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని తప్పనిసరిగా జాగ్రత్త తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. అందుకే కూలీలు ఉదయం 11 గంటల వరకు పనులు ముగించుకోవాలి. తలకు ఎండ తగలకుండా టవల్ చుట్టుకోవాలి. నిమ్మరసం, మజ్జిగ లాంటివి ఎక్కువ తీసుకోవాలి. తెల్లటి కాటన్ దుస్తులు వేసుకోవాలి. ఎండకు వడదెబ్బకు గురైతే ప్రాణాపాయ పరిస్థితులు ఎదుర్కోక తప్పదు.

**టి. సాయిరాం ఎంపిడివో**

ఉపాధి హామీ కూలీలకు పనిచేసే ప్రదేశంలో నీడ కోసం ఏర్పాటు చేసే టెంట్లను ప్రభుత్వం నిలిపివేసింది. పని ప్రదేశంలో ప్రథమ చికిత్స కు అవసరమయ్యే సామాగ్రిని అందిస్తాం. తాగేనీరు కూలీలే వెంట తెచ్చుకోవాలి. వాటికి సంబంధించిన డబ్బులు బ్యాంకు అకౌంట్‌లో కూలీ డబ్బులతో పాటు జమ అయితాయని వారు తెలిపారు.

## అడెల్లి-బోథ్ రోడ్డు పనుల పరిశీలన

**ప్రజాపక్షం/సారంగాపూర్:** సారంగాపూర్ మండలంలోని మండలంలోని శ్రీ మహా పోచమ్మ ఆలయాన్ని గురువారం మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి,భోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు తో కలిసి అడెల్లి నుండి బోథ్ వరకు పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా పనుల పురోగతిని అడిగి తెలుసుకుని,త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.తర్వాత,అడెల్లి మహా పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయాన్ని అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు అల్లోల మురళీధర్ రెడ్డి,నారాయణ రెడ్డి,డీసీమ్స్ చైర్మన్ పత్తి రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ మాధవరావు,మండల కన్వీనర్ మహిపాల్ రెడ్డి,పీఏసీఎస్ చైర్మన్ పీవీ రమణారెడ్డి,హాకీ జిల్లా అధ్యక్షుడు పాకాల రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రో యువ విజ్ఞాన కార్యక్రమానికి దరఖాస్తుల ఆహ్వానం

### 9వ తరగతి విద్యార్థులు అర్హులు
### దరఖాస్తుకు ఈ నెల 23 గడువు

**ప్రజాపక్షం/ఎడపలి:** యువ శాస్త్రవేత్తలకు అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఆహ్వానం పలుకుతోంది. యువతకు అంతరిక్ష విజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు ప్రతి ఏడాది యువ విజ్ఞాన కార్యక్రమం (యు.వి.కా) నిర్వహిస్తుంది. ఈ ఏడాది చేపట్టబోయే కార్యక్రమానికి తొమ్మిదో తరగతి విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తుంది. ఇందులో పాల్గొనే విద్యార్థులకు నేరుగా శాస్త్రవేత్తలతో మాట్లాడేందుకు అవకాశం కూడా కల్పిస్తున్నారు.

ఎవరు దరఖాస్తు చేసుకోవాలి...

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో తొమ్మిదో తరగతి చదివే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. 8వ తరగతిలో సాధించిన మార్కులకు 50శాతం వెయిటేజీ ఇస్తారు. సైన్స్ క్లబ్‌లలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో సైన్స్ వ్యాస రచన, వక్తృత్వ పోటీలో ప్రతిభ కనబరిచి ఉంటే పది శాతం వెయిటేజీ, ఎన్సీసీ స్కౌట్స్, గైడ్సుగా ఉంటే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు 20శాతం, పట్టణ ప్రాంతాల వారికి ఐదు శాతం వెయిటేజీ ఇవ్వనున్నారు.

**అన్నీ ఉచితమే...**

యువికా కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థులకు ఇస్రో అన్ని వసతులు సమకూరుస్తుంది. విద్యార్థులకు ప్రయాణం, భోజన వసతి ఉచితంగా అందిస్తుంది. ఈ ఏడాది మే నెలలో 14రోజుల పాటు ఇస్రో అంతరిక్ష కేంద్రాలకు తీసుకెళ్తుంది. అక్కడ సైన్సుకు సంబంధించిన విశేషాలు, వింతలు తెలియచేయడంతో పాటు రాకెట్ ప్రయోగాలు వాటి పనితీరుపై అవగాహన కల్పించనున్నారు.

**ఈ నెల 23 ఆఖరి గడువు..**

తొమ్మిదో తరగతి విద్యార్థులు ఈ నెల 23వ తేదిలోగా డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఐఎస్ఆర్ఓ.జిఓవి.ఐఎన్ లో రిజిస్ట్రేషన్ చేసుకొని దరఖాస్తులు సమర్పించాలి. దరఖాస్తుల పరిశీలన అనంతరం ఏప్రిల్ 7న ఎంపికైన విద్యార్థుల జాబితాను ఇస్రో యువికా విభాగం విడుదల చేస్తుంది. మే 18నుంచి విద్యార్థులను విడతల వారిగా ఆహ్వానిస్తారు. మే 19నుంచి 30వరకు యువికా 25 కార్యక్రమం నిర్వహించి 31న ముగింపు కార్యక్రమంలో ప్రతిభ ఆధారంగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందివ్వనున్నారు.

యు.వి.కా నిర్వహించనున్న ప్రాంతాలు...

సూళ్లూరుపేట(ఆంధ్రప్రదేశ్), హైదరాబాద్(తెలంగాణ), బెంగళూర్(కర్ణాటక), డెహ్రాడూన్(ఉత్తరాఖండ్), తిరువనంతపురం(కేరళ), షిల్లాంగ్(మేఘాలయ), అహ్మదాబాద్(గుజరాత్) తదితర ప్రాంతాల్లో యువ విజ్ఞాన కార్యక్రమం నిర్వహించనున్నారు.

## ప్రభుత్వ హాస్పిటల్లో మెరుగైన వైద్యాన్ని అందించాలి..

**ప్రజాపక్షం/ఖానాపూర్:** ఖానాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.గురువారం ప్రభుత్వ ఆసుపత్రిలో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశానికి హాజరయ్యారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు.గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు.ప్రవేటు ఆసుపత్రులకు దీటుగా అందించేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు.మరి కొద్ది రోజుల్లో ఎక్స్రే యంత్రం అందుబాటులో వస్తుందని తెలిపారు.అనంతరం ఆసుపత్రిని తనిఖీ చేశారు.మందులను పరిశీలించారు.

తదనంతరం రోగులను పరామర్శించి,ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు.వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఎప్పటికప్పుడు తగిన మోతాదులో నిరు త్రాగుతూ ఉండాలని అన్నారు.వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెంట్ వంశీ,మున్సిపల్ కమిషనర్ కృష్ణ,తహసిల్దార్ సుజాత రెడ్డి,వైద్య సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయోడిన్ లోపంపై గ్రామస్తులకు అవగాహన



**ప్రజాపక్షం/రెంజల్:** అయోడిన్ లోపంతో మానవ శరీరంలో వచ్చే మార్పులు, అనారోగ్య పరిస్థితులపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఇన్స్టిట్యూట్ గ్లోబల్ డెవలప్మెంట్ జిల్లా కో ఆర్డినేటర్ సమత అన్నారు. గురువారం నిజామాబాద్ జిల్లా రెంజల్ మండల కేంద్రంలో అయోడిన్ లోపంపై మహిళలకు, గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ (ఢిల్లీ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అయోడిన్ లోపంతో వచ్చే సమస్యలపై అవగాహన ఇచ్చారు. జిల్లాలో 5 మండలాల్లోని గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రామ్‌ను ఐటీసీ ఆర్థిక సాయంతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా సమత మాట్లాడుతూ.. అయోడిన్ లోపంతో థైరాయిడ్, క్రిటినిజం, ఎదుగుదల లేకపోవడం, రక్తహీనత, బలహీనం తదితర లోపాలు తలెత్తుతాయన్నారు. అయోడిన్‌తో కూడిన ఉప్పును మాత్రమే వినియోగించాలని, ఆకు కూరలు, గుడ్లు, పాలు, బీన్స్, క్యారట్, బెల్లం, పండ్లను తగు మోతాదులో తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రామ్‌ను ఐటీసీ సిబ్బంది, ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబర్ డెవలప్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో చారిత్రిక బిల్లులకు ఆమోదం..



**ప్రజాపక్షం/మామడ :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అన్ని హామీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీహరిరావు అన్నారు.గురువారం మామడ మండలం కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు భుజంగా శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ ఎస్సీ వర్గీకరణ లకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిశేకం చేశారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సర్కారు ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడానికి కృషి చేస్తుందని అన్నారు.కామారెడ్డి డిక్లరేషన్,చెవేళ్ల డిక్లరేషన్ లో భాగంగా బీసీ బిల్లుకు చట్టబద్ధత,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కు చట్టబద్ధత కల్పించడంలో రేవంత్ రెడ్డి సర్కారు పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏనుగు లింగారెడ్డి,ప్రొద్దుటూరు రమణారెడ్డి,పడాల శ్రీనివాస్,బాపయ్య,మొహమ్మద్ రఫీ,నల్ల లింగారెడ్డి,మోతే ఆశన్న,మోతే రాజన్న,అంబటి సాయిరాం,మంగు లింగన్న,తిరుమల్ ప్రశాంత్ శ్రీనివాస్‌గౌడ్,సామ వికాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలలో స్పెషలిస్ట్ డాక్ట్ టీచింగ్ స్టాఫ్ పోస్ట్‌లకు దరఖాస్తు చేసుకోండి..

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాల లో వివిధ విభాగములలో గల స్పెషలిస్ట్ డాక్ట్ టీచింగ్ స్టాఫ్ పోస్ట్లను భర్తీ చెయుటకు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సబ్యకేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం జరిగిందని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎండి శ్రీనివాస్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ నిర్మల్ జిల్లా అనుమతి తో నిర్మల్ ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిధ విభాగములలో గల టీచింగ్ స్టాప్ ప్యాకార్టీలను,గౌరవ వేతనంతో కూడిన కాంట్రాక్ట్ ప్రాతిపదికను భర్తీ చెమటకు అర్హులైన వైద్యుల నుండి ప్రొఫెస్సర్ల పోస్టీలకు ధరఖాస్తులను ఆహ్వానించడమైనది.పైన తెలిపిన పోస్టులకు వయస్సు,విద్యఅర్హతలు (యం.బి.బి.ఎస్,ఎం.డి,ఎంఎస్,/డిఎన్‌బి) ఇతర పూర్తి వివరాలకు(www.gmchirmal. Com) వెబ్ సైట్లో పొందు పరచబడి ఉన్నవి.కావున అర్హులై విద్య అభ్యర్థులు తేది.25.03.2025 (మంగళవారము) రోజున సమయం.ఉదయం 10.30 గం లనుండి 02.00 గం ల వరకు నిర్మల్ ప్రభుత్వ వైద్యా కళాశాల యందు వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించ బడును,కావున అర్హకత గల వైద్య అభ్యర్థులు తమ ఒరిజినల్ ధ్రువ పత్రాలతో హాజరు కావలసిందిగా కోరడమైనది.

## బాధిత కుటుంబానికి ఎల్‌ఓసీ చెక్కు అందజేసిన డిసిసి అధ్యక్షుడు..



**ప్రజాపక్షం/మామడ :** మామడ మండలం పోనకల్ గ్రామానికి చెందిన గడ్డుంద నర్సయ్య అనే వ్యక్తి ఓ ప్రైవేలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు ఆపరేషన్ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.1,50,000 ఎల్‌ఓసీ చెక్కును బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు గురువారం అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు.చెక్కు అదంజేసేందుకు కృషి చేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగు లింగన్న కాలగిరి గంగారెడ్డి,కట్కం సుదర్శన్,తదితరులున్నారు.

## వీధి కుక్కల దాడిలో చుక్కల దుప్పికి ప్రమాదం..

**ప్రజాపక్షం/ఖానాపూర్:** ఖానాపూర్ పట్టణం కొమురం భీమ్ చౌరస్తా డబుల్ బెడ్ రూమ్ కాలనీ పక్కన గల అడవి ప్రాంతం నుండి వచ్చిన చుక్కల దుప్పిని గాయపరిచిన వీధి కుక్కలు,డబుల్ బెడ్ రూమ్ కాలనీలో పక్కనే గల ప్రాంతం నుండి జనవాసం లోకి వచ్చిన చుక్కల దుప్పిని వీధి కుక్కలు గాయపరచడంతో కాలనీవాసులు వీది కుక్కల నుండి కాపాడి ఫారెస్ట్ అధికారులు వచ్చి చుక్కల దుప్పిని వాహనంలో తీసుకుని వెళ్లి కుక్కలు దాడి చేసిన చోట దుప్పికి వైద్యం చేయించి మళ్లీ అడవిలోకి వదిలిపెట్టరు.చుక్కల దుప్పిని కాపాడినందుకు జంతు ప్రేమికులు ఫారెస్ట్ అధికారులకు,డబుల్ బెడ్ రూమ్ కాలనీ వాసులకు కృతజ్ఞతలు తెలియజేశారు.వేసకాలం వస్తునందునే దాహం తీర్చుకోవడానికి ఇలా జనావాసలోకి అడవి జంతువులు వస్తున్నాయి అని వాటికి సరైన నీటి సదుపాయం అడవిలోనే ఉండేలా చూడాలని అక్కడి ప్రజలు ఫారెస్ట్ అధికారులకు తెలియజేశారు.

## బాల్యంలో పెళ్లి చట్టరీత్య నేరం..

**ప్రజాపక్షం/నేరడిగొండ:** నేరడిగొండ మండలంలోని బొందిడి గ్రామంలో ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదువుతున్న 17 సంవత్సరాల అమ్మాయికి పెళ్లి నిశ్చయించుకున్నారని తెలుసుకున్న అంగన్వాడీ సూపర్వైజర్ మంజుల,డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ చైల్డ్ హెల్ప్ లైన్ వారి సహకారంతో గ్రామానికి వెళ్లి బాల్య వివాహాన్ని ఆడ్డుకోవడం జరిగిందని ఆమె తెలిపారు.బాల్య వివహాలు జరపడం వల్ల జరిగే అనార్థాల గురించి గ్రామంలోని పెద్దలకు,గ్రామస్తులకి చైల్డ్ మ్యారేజ్ ప్రొబేషన్ చట్టం గురించి వివరించడం జరిగిందని తెలిపారు.ఇప్పటినుండి ఎవరైనా ఇటువంటి నిర్ణయాలకు వస్తే చైల్డ్ హెల్ప్ లైన్ 1098,కి ఫోన్ చేసి తెలపాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్,పి.ఓఐ.సి స్వామి,సోషల్ వర్కర్ రవికాంత్ అంగన్వాడీ టీచర్ ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

## ఎంఎల్‌ఏ పోచారం శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/కోటగిరి:** రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొంటుందని రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారుడు, బాన్సువాడ ఎంఎల్‌ఏ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం బాన్సువాడ నియోజకవర్గంలోని వర్ని, చందూర్, కోటగిరి, రుద్రూర్, పొతంగల్ మండల కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎంఎల్‌ఏ పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి, మాట్లాడారు. రైతులు తమ ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సన్న రకం ధాన్యానికి ప్రొత్సహకం అందింస్తుందని, దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2320, బి గ్రేడ్ ధాన్యానికి రూ. 2300 కు కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు ధాన్యం శుభ్రం చేసి, పొల్లు లేకుండా తేమ శాతం 17లోపు ఉండేలా కేంద్రాలకు తీసుకవచ్చి మద్దతు ధరను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, వర్ని మార్కెట్ కమిటీ అధ్యక్షులు సురేష్ బాబా, కోటగిరి మండల మార్కెట్ కమిటీ అధ్యక్షులు గైక్వాడ్ హన్మంతు, వర్ని, చందూర్, పొతంగల్ మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## నందిపేట్‌లో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు



**ప్రజాపక్షం/నందిపేట్:** నందిపేట్ మండల కేంద్రంలో గురువారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు బిజెపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. నందికేశ్వర శివాలయంలో బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు అర్చనలు చేయించి మిఠాయిలు, ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలో విద్యార్తులకు పుస్తకాలు, పెన్నులు పంచారు.

## ఆర్థిక సాయం అందజేత

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** భీమ్‌గల్ మండలంలోని రాహత్‌నగర్ గ్రామానికి చెందిన సిరికొండ జలందర్ కుటుంబానికి బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్‌కుమార్ వారి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం చేసినట్లు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన జలందర్ కుటుంబ సభ్యులు భార్య లత, కుమారుడు సిద్ధు, కుమార్తె దివ్యలకు ఆర్థిక సాయం చేశామన్నారు. కార్యక్రమంలో సిరికొండ వెంకటేష్, రాజేందర్, రవి, మదన్, రవి, నర్సింగ్, విజయేందర్, గోవర్ధన్ పాల్గొన్నారు.

## బిసిలకు దామాషా ప్రకారం బడ్జెట్ ఏది ?

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** బీసీలకు దామాషా ప్రకారం బడ్జెట్ ఏదని బీసీ హక్కుల సాధన సమితి కన్వీనర్ తోపునూరు చక్రపాణి డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశం సందర్భంగా బడ్జెట్ ప్రవేశపెట్టిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలంగాణలో ప్రజల ధామాషా ప్రకారం 42 బడ్జెట్ కేటాయించలేదన్నారు. కులగణన చేపట్టిన ప్రకారం బడ్జెట్ కేటాయించాలని కోరారు. గణన ప్రకారం 20000 కోట్ల రూపాయలు కేటాయించాలి కానీ 11405 కోట్లు మాత్రమే కేటాయించారేన్నారు. ఇది సమంజసమా అని ఇప్పటికైనా ప్రభుత్వం సవరించి బడ్జెట్‌ను కేటాయించాలని జిల్లా బీసీ హక్కుల సాధన సమితి కన్వీనర్ చక్రపాణి డిమాండ్ చేశారు. సమావేశంలో రాధాకుమార్, హన్మాండ్లు, సాయన్న పాల్గొన్నారు.

## టిజిఒ సమస్యల పరిష్కారానికి కృషి

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** టీజీఓ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ అన్నారు. గురువారం తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ జిల్లా డైరీ, నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని అధ్యక్షులు అలుక కిషన్, ప్రధాన కార్యదర్శి అమృత్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రభుత్వ సలహాదారు మహ్మద్ షబ్బీర్ అలీ, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, నుడా చైర్మన్ కేశ వేణు పాలొగని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహ్మద్ షబ్బీర్‌అలీ మాట్లాడుతూ జిల్లా అధికారులు విధి నిర్వహణలో సమర్థవంతంగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకరావలని ప్రభుత్వ పథకాలు ప్రజల్లో తీసుకెళ్లి అర్హులకు పథకాలు చేరేలా కృషి చేయాలని సూచించారు. టీజీఓకు సంబంధించినచాలా సమస్యలు గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్నాయని ఆర్థిక పరమైన బిల్లులు ఇప్పటివరకే కొన్ని పరిష్కారం చేసాం మిగిలిన సమస్యలు కూడా విడతల వారిగా పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ ఉద్యోగులు పని చేయటంతోనే జిల్లా అభివృద్ధి చెందుతుందని ఉద్యోగులకు వెన్నంటి ఉంటానన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్‌రావు, సత్యనారాయణ, శ్రీనివాస్, సంతోష్, అలుక కిషన్, అమృత్‌కుమార్, రమన్‌రెడ్డి పాల్గొన్నారు.



## ట్రాఫిక్ సిబ్బందికి కంటి అద్దాలు, వాటర్ బాటిల్స్ అందజేత

**ప్రజాపక్షం/నిజామాబాద్ అర్బన్ :** వేసవి కాలం మండుటెండలో విధులు నిర్వహిస్తున్న ట్రాఫిక్ సిబ్బంది తమ కనులను అతినీలలోహిత కిరణాల వలన జబ్బులు వచ్చి అనారోగ్యానికి గురవుతున్నారని వారి క్షేమాన్ని ఆకాంక్షిస్తు సామాజిక బాధ్యతగా నిజామాబాద్ కెమిస్ట్ అండ్ డ్రగిస్ట్ లు సంఘం ట్రాఫిక్ సిబ్బందికి కూలింగ్ గ్లాసెస్ వాటర్ బాటిల్స్ అందించడం చాలా సంతోషకరమని నిజామాబాద్ పోలీసు కమిషనర్ సాయి చైతన్య అన్నారు. గురువారం స్తానిక పోలీసు కమిషనర్ క్యాంపు కార్యాలయంలో ట్రాఫిక్ సిబ్బంది అనునిత్యం పట్టణ వాహన చోదకులకు సేవలందిస్తున్న వీరు ఎండకనా, వాననకా, ప్రజా క్షేమం కోరే ట్రాఫిక్ సిబ్బందికి నిజామాబాద్ కెమిస్టు అండ్ డ్రగిస్టు వారి సౌజన్యంతో కూలింగ్ గ్లాసెస్, వాటర్ బాటిల్‌ను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి అద్దాలను సిబ్బంది ప్రతి ఒక్కరు తప్పక ధరించి చక్కగా సద్వినియోగం చేసుకోవాలని, వీటి వలన దుమ్ము, దూళి కంటికి ఎలాంటి ప్రమాదం కలగదని ఉన్నారు. సిబ్బంది ప్రతి ఒక్కరు ప్రజలతో మర్యాదతో వ్యవహరించాలని, సిబ్బందికి ఇంకా ఎలాంటి అవసరాలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి నారాయణ, సిఐ ప్రసాద్, నిజామాబాద్ జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగిస్టు అధ్యక్షులు మధుసూదన్, శ్రీధర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సుధాకర్, సంతోష్, ట్రేజరర్ సాయిలు, మల్లేశ్, ట్రాఫిక్ ఎస్ఐలు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



## కాంగ్రెస్ హయాంలో బిసి డిక్లరేషన్

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** మూడు ముఖ్యమైన బిల్లులు పాస్ చేసిన ఘనత కాంగ్రెస్ దేవుని, కాంగ్రెస్ హయాంలో బీసీ డిక్లరేషన్ బిల్లు ఆమోదం పొందటం గొప్ప విషయమని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. సబ్బండ వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అందుకనుగుణంగా బడ్జెట్ కేటాయించటం జరిగిందన్నారు. రాష్ట్రంలో 98 శాతం కులగణన పూర్తి చేశామని, లక్ష మంది ఉద్యోగులతో సర్వే పూర్తి చేశామన్నారు. ప్రజల స్థితిగతులు ఏంటి, విద్యా అర్హతలు, రాజకీయ స్థితి ఏంటి ? ఇతర అన్ని విషయాలు సర్వేలో 75 ప్రశ్నలతో పూర్తి చేసి భద్రపర్చామన్నారు. ఎన్నికల్లో చెప్పిన విధంగా బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్ అసెంబ్లీలో ఆమోదించటం జరిగిందని, ఎస్సీ వర్గీకరణ బిల్లు సైతంఆమోదం తెలిపామన్నారు. 75 ఏళ్లలో ఏ ప్రభుత్వం చేయని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం తెలపటం మామూలు విషయం కాదని బీఆర్ఎస్, బీజేపీ వాళ్లు మా వల్లనే ఎస్సీ వర్గీకరణ చేశారంటున్నారని దేశంలో ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని సుప్రీం కోర్టులో వెలువడిన తర్వాత 6 నెలల్లో చట్టబద్ధత కల్పించటం జరిగిందన్నారు. సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, భూమారెడ్డి, సిరికొండ, ధర్పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బాకారం రవి, చిన్నబాల్ రాజ్, ధర్పల్లి పిఏసిఎస్ చైర్మన్ చిన్నారెడ్డి, పొన్నాజీపేట్ పీఏసీఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ఉమ్మాజీ నరేష్, సంతోష్‌నాయక్, మంగిత్య, ఎర్రన్న, శ్రీనివాస్, భగవంత్‌రెడ్డి పాల్గొన్నారు.



## ఘనంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ఆర్మూర్:** వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ ఇస్సాపల్లి జీవన్ జన్మదిన వేడుకలు మార్కెట్ కమిటి కార్యాలయంలో గురువారం ఛైర్మన్ సాయిబాబాగౌడ్ మండల అధ్యక్షులు ఎస్‌కె చిన్నారెడ్డిల సమక్షంలో పూలదండతో సత్కరించి శాలువా కప్పికేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరువురు మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో అనేక ఉన్నత పదవులు పొంది మంచిపేరు సంపాదించాలన్నారు. కార్యక్రమంలో భూపేందర్, చిట్టిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎంఎల్‌ఏ

**ప్రజాపక్షం/బోధన్:** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ప్లాజా ఫంక్షన్ హాల్‌లో గురువారం సాయంత్రం ప్రభుత్వం ఆధ్వర్యంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లీం మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బోధన్ ఎంఎల్‌ఏ సుదర్శన్ రెడ్డి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఎంఎల్‌ఏ సుదర్శన్ రెడ్డితో పాటు ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ రాజిరెడ్డి, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, ఏసీబీ శ్రీనివాస్, మైనార్టీ పెద్దలు, మాజీ కౌన్సిలర్ శరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**ప్రజాపక్షం/మాక్లూర్:** మాక్లూర్ మండలంలోని భారతీయ జనతా పార్టీ ఆద్వర్యంలో ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ రుక్మిణిసమేత విఠలేశ్వర్, అయ్యప్ప, ఆంజనేయ స్వామివారి దేవాలయంలో అభిషేకం, అర్చన, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండల అధ్యక్షురాలు గంగోని మదారి మమత, మాక్లూర్ మండల బిజెపినాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి, ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం బిజెపి పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ప్రాథమిక పాఠశాలలో పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు, మండల, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆందోళనకు గురి కాకుండా పరీక్షలు రాయాలి

**ప్రజాపక్షం/మోర్తాడ్:** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలంలోని ఆయా గ్రామాలలో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఎటువంటి ఆందోళనకు గురికాకుండా పరీక్షలు రాయాలని మోర్తాడ్ మండల విద్యాశాఖ అధికారి సమ్మిరెడ్డి సూచించారు. నేటి నుంచి జరగబోయే పదో తరగతి పరీక్షలకు మోర్తాడ్ మండలంలో 185మంది బాలురు, 163మంది బాలికలు మొత్తం 348మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు మోర్తాడ్ మండల విద్యాశాఖ అధికారి సమ్మిరెడ్డి గురువారం తెలిపారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల మోర్తాడ్‌లో 152మంది గవర్నమెంట్ హై స్కూల్ మోర్తాడ్‌లో 150మంది జడ్పీహెచ్ఎస్, పాలెం పాఠశాలలో 46మంది విద్యార్థులు పరీక్ష రాయబోతున్నారని తెలిపారు. అలాగే ఆయా పరీక్ష కేంద్రాలను పరిశీలించి అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని సిఎస్ లను, డీఓ లను ఆదేశింఆమని తెలిపారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులు సమయానికి ముందుగానే పరీక్ష సెంటర్లకు రావాలని, పరీక్షలు రాసే సమయంలో విద్యార్థులు ఎటువంటి టెన్షన్ పెట్టుకోకుండా పరీక్షలు రాయాలని ఆయన కోరారు.